క్లుప్తంగా

పుస్తకాల పంపిణీ అభినందనీయం



ఉపాధ్యాయులకు పుస్తకాలు అందజేస్తున్న అక్షర ఫౌండేషన్ సభ్యులు

చివ్వెంల : ఉపాధ్యాయులకు సాహితి పుస్తకాల పంపిణీ అభినందనీయని జిల్లా సెక్టోరియల్ అధికారి జనార్దన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆస్థిత్వం ఎన్‌జీఓ, అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సాహితి పుస్తకాలు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 34పాఠశాలల్లో తెలుగు భాష పుస్తకాలు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు బత్తుల దామోదర్‌రెడ్డి, చైర్మన్ యాసా రాంకుమార్‌రెడ్డి, కట్ట కృష్ణయ్య, రామచంద్రయ్య, వెంకటేశ్వర్లు, గురుచరణ్, రమణ, ఉప్పలమ్మ, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

'హెల్తీ పై' ఆస్పత్రిలో ఉచిత వైద్యపరీక్షలు

సూర్యాపేట : పట్టణంలోని జమ్మిగడ్డలో గల హెల్తీ పై ఆస్పత్రిలో కృష్ణాష్టమి సందర్భంగా నేటి (గురువారం) నుంచి 10తేదీ వరకు డాక్టర్ ఫీజు లేకుండా ఉచితంగా పరీక్షించనున్నట్లు ఆస్పత్రి డాక్టర్ మతకాల చలపతిరావు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. దీర్ఘకాలిక వ్యాధులు నడుము నొప్పి, మోకాళ్ల నొప్పులు, వెన్నుపూస నొప్పి, నరాల బలహీనత, కిడ్నీ సంబంధించిన వ్యాధులు, గర్భిణుల సమస్యలు, షుగర్, బీపీ, ఈసీజీ టెస్టులతో పాటు జ్వరానికి సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'బీఆర్‌ఎస్‌ను రానున్న ఎన్నికల్లో ఓడిస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీను

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : యువతను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్‌ను రానున్న ఎన్నికల్లో ఓడిస్తామని, బీఆర్‌ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట ఏఐవైఎఫ్ నాయకులు ఎడెల్లి శ్రీకాంత్, దిండుగాల సురేష్, అయితేగాని కామేష్, వాడపల్లి గోపి, వంశీ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట రూరల్ : పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాలెంల గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన బీసీ బంధు చెక్కులు ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో మండలంలో ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి చెందడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, పార్టీ నాయకులు పులగం రాఘవరెడ్డి, మామిడి తిరుమల్, ఆవుదొడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారధులు



తిరుమలగిరిలో జర్నలిస్టులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తుంగతుర్తి : జర్నలిస్టులు సమాజానికి ప్రభుత్వానికి మధ్య వారధిగా చేస్తున్న కృషి అమోఘమని వాసవీ, వనితా క్లబ్‌ల అధ్యక్షులు బండారు వీణ, వినయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు కేసీ గుప్తా జయంతి వారోత్సవాల్లో భాగంగా జర్నలిస్టు డే పురస్కరించుకొని జర్నలిస్టులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్, ఓరుగంటి అంతయ్య, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, పాలవరపు సంతోష్, తల్లాడ శ్రీను, కేదారి, పాత్రికేయులు రవిశర్మ, నసీరుద్దీన్, రాజేంద్రప్రసాద్, యాదగిరి, సుభాష్ పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : పాత్రికేయుల వృత్తి కత్తి మీద సాము లాంటిదని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి అన్నారు. జర్నలిస్టు డేను పురస్కరించుకొని బుధవారం పట్టణంలో మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ విలేకరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్‌బాబు, రామచంద్రంగౌడ్, శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అందరిని అలరించారు. అనంతరం పాఠశాలల్లో ఉట్లు కొట్టే కార్యక్రమం చేపట్టారు. అదే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట : జయ పాఠశాలలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు



సూర్యాపేట : అంజలి స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



ఆధ్య, అక్షిత, మిథున్, సూర్యాపేట



చివ్వెంల : వివిధ వేషధారణలో చిన్నారులు



నూతనకల్ : నాగార్జున ఉన్నత పాఠశాలలో వివిధ వేషధారణలో చిన్నారులు



తిరుమలగిరి : కృష్ణవేణి పాఠశాలలో ఉట్లు కొడుతున్న చిన్నారులు



సూర్యాపేటటౌన్ : జీఆర్ వివేకావాణి పాఠశాలలో శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు



సూర్యాపేట : గోపిక, శ్రీకృష్ణుడు వేషధారణలో చిన్నారులు

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కిశోర్‌కుమార్



తిరుమలగిరిలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

తిరుమలగిరి (తుంగతుర్తి) : అన్ని వర్గాలు, మతాల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ కుల వృత్తిదారులు 300మందికి మంజూరైన రూ.లక్ష చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు కుల వృత్తులకు సరైన ఆదరణ లేకపోవడంతో ఉపాధి కరువయ్యిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దళిత బంధు పథకం ద్వారా నియోజకవర్గంలో తిరుమలగిరి మండలంలో 2300మందికి, మిగతా 8మండలాల్లో 1200 మందికి రూ.10లక్షలు ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలీరవీందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సోమేష్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామంతో పాటు ఆవాస తండాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ సర్పంచ్ బందెల లక్ష్మీశంకర్, జిల్లా శ్రీరాములు, బందెల వెంకన్న, మచ్చ వెంకన్న, పెద్దవెంకన్న, గోవర్దన్, కెతావత్ శివాజీ, లక్ష్మయ్య, గుగులోతు శ్రీను పలువురు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణి, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ, కసనబోయిన వెంకన్న, లొడంగి లింగరాజు, రాము, సాయిలు, శ్రీను, సైదులు, వి.లింగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, ఈరేటి అంజయ్య, ఈదుల కిరణ్‌కుమార్, బండగొర్ల యల్లయ్య, బోయిని లింగమల్లు, అంజయ్య, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకుడు మానే శ్రీనివాస్

తుంగతుర్తి : రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతికార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు మానే శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రజలను మోసం చేస్తున్నాయని, వాటిని తరిమికొట్టాలని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలే లక్ష్మి, అధికార ప్రతినిధి శ్యామల కిరణ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



తుంగతుర్తి : తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఆర్డీఓ

తుంగతుర్తి : ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు, రాజకీయ పార్టీలు చూడాలని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటరు జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే తెలపాలన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలను ముందుగా గుర్తించి ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసేలా చూసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, అల్లావుద్దీన్, ఆర్‌ఐలు రవీందర్‌రెడ్డి, మహ్మద్‌అలీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ తనిఖీ

మద్దిరాల : మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, గ్రామాల్లో గల పోలింగ్ బూత్‌లలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అందే విధంగా మండలంలోని 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఈనెల 19 తేదీలోపు ఓటరుగా బీఎల్‌ఓల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలు ఓటర్ లిస్టును పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ అమీన్‌సింగ్, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌ఓలు ఉన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



దురాజ్‌పల్లి (సూర్యాపేట) : నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



తిరుమలగిరి (తుంగతుర్తి) : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎల్గూరి గోవింద్ విమర్శించారు. బుధవారం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరిచే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు వల్లపుదాసు సాయికుమార్, మామిడి సుందరయ్య, అర్వపల్లి లింగయ్య, మామిడి పుల్లయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

తిరుమలగిరి (తుంగతుర్తి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం నాయకులు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు యాదగిరిరావు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు అధిక ధరలు తగ్గించాలని, ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉప్పలయ్య, లక్ష్మి, అబ్రహాం పాల్గొన్నారు.

తుంగతుర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ.. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ ప్రజలపై అనేక రకాలైన భారాలను మోపుతున్నారని అన్నారు. అనంతరం డీటీ హరిచంద్రప్రసాద్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓరుగంటి అంతయ్య విజయమ్మ, గడ్డం ఎల్లయ్య, బోనాల వెంకన్న, జాను తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



అర్వపల్లిలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : మండల పరిధిలోని పలుకుబోడుతండా, మల్లన్నగుట్టల ఆవాసాల గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు కావడంతో గ్రామస్తులు బుధవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మాట్లాడుతూ.. 365జాతీయ రహదారి నుంచి మల్లన్నగుట్ట మీదుగా పలుకుబోడుతండా వరకు రూ.35లక్షలతో 1.5కిలోమీటర్ల వరకు బీటీరోడ్డు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న, సింగారంతండా సర్పంచ్ పద్మశంకర్, ఎంపీటీసీ కవిత, మోదల పరమేష్, రాములు, వీరయ్య, జలంధర్, సోమయ్య, తూము యాకయ్య, ధరావత్ రమేష్, ధరావత్ జైపాల్, తూము నాగయ్య, మల్లయ్య, ఎల్లయ్య, దామోదర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని తూర్పుతండా, గన్నెనాయక్ తండాలకు వెళ్లే రోడ్లకు రూ.3కోట్లతో బీటీ మంజూరు చేయడాన్ని హర్షిస్తూ అర్వపల్లిలో బుధవారం సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బొడ్డు రామలింగయ్య, సర్పంచ్‌లు బి.సునీతారామలింగయ్య, ఎల్.స్వాతిరవీందర్ నాయక్, మాణిక్యం, ఎంపీటీసీ బిక్కునాయక్, ఉపసర్పంచ్ సుజాతసంజీవ్‌నాయక్, కేతావత్ శ్రీను, మెండె సురేష్, ఉయ్యాల రాము పాల్గొన్నారు.

కార్మికులను పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న డేవిడ్‌కుమార్

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ ప్రభుత్వం కార్మికులను పట్టించుకోవడం లేదని, వారి సంక్షేమానికి ఎలాంటి పథకాలను అమలు చేయడం లేదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏపూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వం నిజమైన అర్హులకు వాటిని అందించడం లేదన్నారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, నాయకులు కారింగుల వెంకన్న, కాంచనపల్లి సైదులు, ఎస్‌కే జిలేరు, దేశోజు మధు, ఎర్రయ్య, సయ్యద్, సింహాద్రి, భరత్, ముజ్జి పాల్గొన్నారు.

కుటుంబానికి న్యాయం చేయాలని రాస్తారోకో



రాస్తారోకో నిర్వహిస్తున్న మృతుడి బంధువులు

నూతనకల్ : మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలో లింగాల వెంకటయ్య కుటుంబ సభ్యుల దాడిలో గాయపడి మృతి చెందిన లింగాల ఉప్పలయ్య కుటుంబానికి న్యాయం చేయాలని, పోలీసుల తీరును నిరసిస్తూ బంధువులు స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 27న గ్రామంలో ఉప్పలయ్య మృతి చెందాడని, ఆయన మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించాల్సిన పోలీసులు వారికి తెలియకుండా వేరే దారిలో గ్రామానికి చేర్చారని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయకుండా పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని బంధువులు ఆరోపించారు. ఇప్పటికీ దాడి చేసిన వారిలో కొంతమందిపై కేసులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని రాస్తారోకో చేశారు. నిందితులను త్వరలో అరెస్టు చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో మృతుడి బంధువులు ధర్నాను విరమించారు.

రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించాలని ధర్నా



ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

నూతనకల్ : మండలంలోని జెన్నారెడ్డి భూస్వాముల దగ్గర కొనుగోలు చేసి భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. జెన్నారెడ్డి భూస్వాములు సీలింగ్ యాక్టు రాకముందే తమ భూములను అమ్ముకోగా రైతులు కొనుగోలు చేశారని, కొనుగోలు చేసిన రైతుల్లో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన పేద రైతులు ఉన్నారని అన్నారు. పట్టా పాస్‌పుస్తకాలు ఇవ్వాలని సంబంధిత అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు నేటి వరకు పాస్‌పుస్తకాలు అందించలేదని వారు పేర్కొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు మల్లు నాగార్జున్‌రెడ్డి, మండారి డేవిడ్‌కుమార్, దూళిపాల ధనుంజయ్, మూరగుండ్ల లక్ష్మయ్య, తొట్ల ప్రభాకర్‌గౌడ్, రంగారెడ్డి, పులుసు సత్యం, బొడ్డు శంకర్ పాల్గొన్నారు.

బీజేపీ టికెట్ కోసం..



సూర్యాపేట, కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేయడానికి బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓయూ జేఏసీ నాయకుడు జటంగి సురేష్

సంక్షిప్త సమాచారం

ఆత్మకూరులో భారీ వర్షం

ఆత్మకూరు (ఎస్) : మండల వ్యాప్తంగా బుధవారం భారీ వర్షం కురిసింది. మంగళవారం రాత్రి నుంచి మోస్తరు వర్షం పడగా బుధవారం మధ్యాహ్నం ఒక్కసారిగా గంటసేపు భారీ వర్షం కురవడంతో వీధులన్నీ జలమయ్యాయి. మండలంలోని పలు చెరువులు అలుగులు పోస్తున్నాయి.

నేడు బాల గోకులం

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని నేడు (గురువారం) సాయంత్రం జిల్లా కేంద్రంలోని పది సంవత్సరాల లోపు బాలబాలికలకు చిన్ని కృష్ణుడు, గోపికల వేషాధారణ పోటీలు (బాల గోకులం) నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దారూరి శ్రీనాథచార్యులు, మహేశ్వరం రవిచంద్ర, కార్యక్రమం సంయోజకులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్‌కుమార్ బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి చిన్నారికి ప్రోత్సాహక బహుమతి ప్రశంసపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

విదేశాలకు పార్సిల్ సర్వీస్ ప్రారంభం

పెన్‌పహాడ్ : సూర్యాపేట తపాలా కార్యాలయంలో జూలై 01 నుంచి డాక్‌ఘర్ నిర్యత్ కేంద్ర సర్వీస్ ద్వారా తక్కువ ఖర్చుతో విదేశాలకు సులభంగా పార్సల్స్ పంపే సర్వీస్ ప్రారంభించినట్లు హుజూర్‌నగర్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో బ్రాంచ్ పోస్టాఫీస్‌ను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సర్వీసును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయాలి

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గాన్ని రెండు రెవెన్యూ డివిజన్లుగా మార్చాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతనకల్, మద్దిరాల, అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి, తుంగతుర్తి మండలాలను కలిపి తుంగతుర్తి రెవెన్యూ డివిజన్‌గా, మోత్కూరు, అడ్డగూడూర్, గుండాల, ఆత్మకూర్ (ఎం) మండలాలను కలుపుతూ మోత్కూరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గాజుల మహేందర్, ఉపాధ్యక్షులు కత్తుల నరేష్, మధు, నాగరాజు, లక్ష్మణ్, శ్రీకాంత్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి మృతి బాధాకరం

సూర్యాపేటటౌన్ : పెన్‌పహాడ్ మండలంలోని సింగిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వర్తిస్తున్న జలగం కవిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.సోమయ్య, ఎస్.అనిల్‌కుమార్‌లు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. కవిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

అర్వపల్లి : పంట రుణాలు పొందిన రైతులు ఏడాది లోపు తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని జాజిరెడ్డిగూడెం ఎస్‌బీఐ మేనేజర్ బదావత్ రామకృష్ణ తెలిపారు. రైతులకు ఈ విషయంపై అవగాహన కల్పించడం కోసం బుధవారం బ్యాంక్ ఎదుట ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఫీల్డ్ అధికారి సురేందర్, పీఏ అక్షయవర్మ, క్యాషియర్ వెంకన్న, బ్యాంక్ సిబ్బంది పృథ్వీరాజ్, రమేష్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట మూడు రోజులుగా చేపట్టిన దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్, జిల్లా అధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వర్లు, సయ్యద్, లక్ష్మీనారాయణ, సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

దాత ఇచ్చిన స్థలంలోనే భవనం నిర్మించాలి

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెంలో దాత మోర ఆనంద పంచాయతీకి అందజేసిన 3గుంటల స్థలంలోనే అధికారులు గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం సర్పంచ్ రమావత్ పీరమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కారింగుల సోమయ్య, వజ్జె సైదయ్య, మర్రి నర్సయ్య, అప్పరబోయిన వెంకన్న, అంజయ్య, నర్సయ్య, నాగరాజు, పులకరం జానయ్య, గోపాలు, రమణ, జానకమ్మ, నాగమ్మ, బుజ్జమ్మ పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

సూర్యాపేట టౌన్ : పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఈనెల 14న నిర్వహించనున్న రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆర్‌వీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు బంటు సందీప్ అన్నారు. బుధవారం పట్టణంలో మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కుడిమల్ల ఈశ్వర్, గౌతమ్, విజయకృష్ణ, సాయి, గోపి, వాసు, దినేష్, శివ, యోన, శ్యామ్, మహేష్ పాల్గొన్నారు.